# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 18, 2011

13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- IV నంబరు -- 3

శక సంవత్సరం – 1932, ఫాల్గుణం – 27

## FRIDAY, THE 18th MARCH, 2011

**13 L.A. VII SESSION, VOL—IV No. - 3**

***27 - Phalgun, 1932 - S.E.***

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశం : ఇరవై ఒకటవ రోజు)**

**శుక్రవారం, మార్చి 18, 2011**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
3. నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానాలు (అనుబంధం – 1)
4. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
5. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
6. సభా సమక్షంలో ఉంచబడిన పత్రం
7. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

---------

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## శుక్రవారం, మార్చి 18, 2011

***

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

***

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

(కాంగ్రెస్ సభ్యులు కొంత మంది తమ సీట్ల నుండి ముందుకు వచ్చి జై తెలంగాణ, జై తెలంగాణ, We want Telangana, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టాలి అని నినాదాలు చేయసాగారు)

(తెలుగుదేశం సభ్యులు భూసేకరణ, భూ కేటాయింపులు, భూ మినహాయింపులపై సంయుక్త శాసన సభా కమిటీ వేయాలని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ తమ సీట్ల వద్ద నిలబడ్డారు)

MR. DEPUTY SPEAKER : You are very senior members. Please go back to your seats. You should have a better beginning in the morning than this. Please go back to your seats. Please advise your members.

1. Adjournment Motion given notice of by Shri G. Mallesh garu and others regarding the need to allocate adequate amount of funds for Social Welfare Hostels is DISALLOWED.

2. Adjournment Motion given notice of by Shri G. Kishan Reddy Garu regarding the need to discuss the hardships of toddy tapers, handloom workers and fishermen due to lack of employment is DISALLOWED.

I thought you were all busy till late in the night.

(Interruptions)

Let us leave it at that. You have already discussed in the Floor Leaders meeting. Government has responded. You should not create dead-lock. Let the House go on. దయచేసి సభను స్తంభింప చేయడానికి ఏమాత్రం కూడా అవకాశం ఇవ్వవద్దు.

(400 కోట్ల రూ.ల భవనాన్ని చేజిక్కించుకున్న కంత్రీ ఎవరు అని రాసి ఉన్న ప్లకార్డులను తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రదర్శించసాగారు)

(అంతరాయం)

అవునండీ.

Question No. 81 (3987) is postponed at the request of the Member. Question No. 82 (3867)

( TDP Members rushed to the podium with placards )

Please don't obstruct like that. Let the business of the House go on.

(వేయాలి, వేయాలి, జె.ఎల్.సి ని వేయాలని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

(అక్రమ భూ కేటాయింపులపై జె.ఎల్.సి వేయాలని తెలుగుదేశం సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

( Shri Julakanti Ranga Reddy came to the podium with a placard)

Ranga Reddy Garu, it is not proper. Please go back. You have a certain status in the House. You should not come to the podium. Please go back Ranga Reddy garu.

(Interruptions)

(శ్రీ జూలకంటి రంగారెడ్డి తిరిగి తమ సీటుకు వెళ్లారు)

Please go back to your seats.

(వేయాలి, వేయాలి, జె.ఎల్.సి ని వేయాలని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

(అవినీతి ప్రభుత్వం, అక్రమాల ప్రభుత్వం నశించాలని, అక్రమ కేటాయింపులు చేసిన ప్రభుత్వం నశించాలని, జె.ఎల్.సి వేయాలని తెలుగుదేశం సభ్యులు పోడియం దగ్గరే నిలబడి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

Please don't stall the Question Hour like this.

(Interruptions)

ప్రతి రోజూ ప్రశ్నోత్తరాలను ఈ విధంగా స్తంభింప చేయడం ఏ మాత్రం సబబు కాదు. Please do not stall question hour like this.

(Interruptions)

You are there in the Floor Leaders meeting.

(సెజ్‌ల పేరుతో అక్రమ భూ కేటాయింపులపై సభా సంఘం వేయాలని రాసి ఉన్న ప్లకార్డును సిపిఐ(ఎం) పార్టీ సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి తమ సీటు వద్దనే నిలబడి ప్రదర్శించసాగారు)

రంగారెడ్డి గారూ, మీరు కూడా ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో మీ అభిప్రాయాలను వ్యక్తపరచారు. ప్రభుత్వ దృష్టికి కొన్ని విషయాలు తీసుకొచ్చారు. మీరు ఈ విధంగా నిరసన తెలుపుతూ ప్లకార్డులు పట్టుకుంటే ఎలా?

(Interruptions)

Let us not create the dead lock.

(అక్రమ భూ కేటాయింపులపై జె.ఎల్.సి వేయాలని, అక్రమ భూ కేటాయింపులను రద్దు చేయాలని తెలుగుదేశం సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి)ః (మైక్ లేకుండా) గతంలో నారాయణరావు గారు, శ్రీపాదరావు గారు స్పీకర్‌గా ఉన్నప్పుడు మూడ్ ఆఫ్ ది హౌస్ చూసిన తరవాత ప్రభుత్వానికి రెండు సార్లు డైరక్షన్ ఇచ్చారు. శ్రీపాదరావు గారి కుమారుడు శాసనసభా వ్యవహారాల మంత్రిగా ఉండి..........

MR. DEPUTY SPEAKER: There is nothing personal or individual. We all have to follow certain procedures and practices.

(Interruptions)

SRI GALI MUDDU KRISHNAMA NAIDU (Without mike) : Speaker can direct the Government.

MR. DEPUTY SPEAKER: Let us not create dead lock.

(Interruptions from Sri G.Muddukrishnama Naidu)

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) (మైక్ లేకుండా) : హౌస్ కమిటీ వేయడానికి ప్రభుత్వం ఎందుకు భయపడుతున్నది? కమిటీని వేసి మీ చిత్త శుద్ధిని నిరూపించుకోండి.

శ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ) (పోడియం వద్దనే నిలబడి) : అక్కడా, ఇక్కడా రెండు కరప్ట్ ప్రభుత్వాలే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః నిన్న ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో మీరు మీ అభిప్రాయం వ్యక్తపరచారు. ప్రభుత్వం స్పందించింది. Let us not create dead-lock.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః మేం కూడా గట్టిగా చెప్పాం సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మనం ఎంత చేసినా సభా సమయాన్ని వృథా చేసుకోకుండా ముందుకు వెళ్లాలి. ఈ విధంగా అడ్డుపడితే ఎట్లా? Please don’t obstruct. Repeatedly I am requesting you please do not obstruct.

(Interruptions)

(శ్రీ జూలకంటి రంగారెడ్డిని ఉద్దేశించి) మీరు కూడా అట్లా  ప్లకార్డులు పట్టుకోవడం కరెక్ట్ కాదు.

The House is adjourned for 15 minutes.

( At 9-08 a.m. the House adjourned for 15 minutes.)

ఉ.10.10

(The House re-assembled at 10.18 A.M with the Hon'ble Deputy Speaker in the Chair.)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(Interruptions)

MR. DEPUTY SPEAKER: All the questions are postponed.

## నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానాలు (అనుబంధం – 1)

(At this juncture, most of the Hon'ble Members of the TDP rushed towards the Podium)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

MR. DEPUTY SPEAKER: I will ask the Minister for Major Industries to respond. I will ask the Minister for Major Industries to respond. After that I will give you opportunity to speak. Please go back to your seats. Please go back to your seats. Please sit down.

(At this stage, the Hon'ble Members of the TDP went back to their seats.)

MR. DEPUTY SPEAKER: Consequent to the adjournment motion under Rule 63 given by the TDP regarding the land allotment to Brahmani Info Tech and the land allotted to SEZ in Shamshabad area I would like the Hon'ble Minister for Major Industries to respond on this and make a brief mention.

ఉ.10.20

డా.జె.గీతారెడ్డి (భారీ పరిశ్రమల శాఖా మంత్రి): స్పీకర్ సార్, గత కొన్ని రోజులుగా ఈ అంశం మీదనే పట్టుబట్టి సభ నడవనీయకుండా చేయడం ఇబ్బందికరంగా ఉంది. మొట్ట మొదటిసారి ఈ శాసన సభలోకి అడుగుబెట్టిన శాసన సభ్యులు ఎన్నో ఆశలతో వారి వారి నియోజక వర్గ సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశలతో ప్రశ్నలు వేయడం, ఆ ప్రశ్నలు చర్చకు రాకపోవడం ఇవన్నీ జరుగుతుంటే మాకే కాదూ అందరికీ ఇబ్బందిగా ఉంది. నేను ప్రతిపక్ష సభ్యులను కోరేదేమంటే కిరణ్‌కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నడపబడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదు. ఎంతో పారదర్శకతతో with total transparency స్వయానా మన ముఖ్యమంత్రి గారు ఎక్కడ ఏ భూ కేటాయింపు ఉన్నా రెవ్యూ చేస్తామని అస్యూరెన్స్‌ను అంత ధైర్యంగా ఇచ్చారంటే మనమందరం ఆయన్ను మెచ్చుకోవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వాన్ని నడుపుతున్న ముఖ్యమంత్రి గారు ఏ దిశలో పయనిస్తున్నారో తెలుసుకున్న తరువాత కూడా ఇంత పట్టుపట్టడం నాకు ఆశ్చర్యకరంగా ఉంది. ఈ సభలో నేను లేచి చెప్పడం జరిగింది. తరువాత శాసన సభా వ్యవహారాల మంత్రి గారు చెప్పారు, చీఫ్ విప్ గారు కూడా చెప్పారు. అందరం దీన్ని తప్పకుండా రెవ్యూ చేస్తామని చెప్పడం జరిగింది. కానీ ఇప్పుడు ఈ అంశం మీద రూల్ 6 క్రింద వాయిదా తీర్మానం ఇచ్చారు.

దాంట్లో బ్రాహ్మణి ఇన్‌ఫ్రాటెక్ గురించి, సెజ్‌లకిచ్చిన భూ కేటాయింపుల గురించి ఇచ్చారు. బ్రాహ్మణికి నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని వాళ్లకి(ప్రతిపక్ష సభ్యులకు) తెలిసిన విషయమే. ఈ ప్రభుత్వం దేనికీ వెనుకాడడం లేదు. ఎవర్నీ ప్రొటెక్ట్ చేయడం లేదు. Whatever is the Rule we are going by that Rule అని చెబుతున్నాను. నేను అన్ని వివరాలు సేకరించి సోమవారం నాడు స్టేట్‌మెంటు ఇస్తానని సభ్యులకు హామీ ఇస్తున్నాను.

శ్రీ పి.కేశవ్ : సార్ మేము అడిగింది ఏమిటంటే ప్రభుత్వం గత 2004వ సంవత్సరం నుండి హైటెక్ సిటీ దగ్గర పుప్పాలగూడలో ఎకరా, అర ఎకరా సాగు చేసుకునే భూములను పేద దళితుల దగ్గర నుండి లాక్కుని వాళ్ల ఉపాధిని పోగొట్టి పెద్ద పెద్ద మల్టీనేషనల్ కంపెనీలకు కేటాయించారు. ఆ కంపెనీలు ఇవాల్టి వరకూ ఒక్క ఉద్యోగం ఇస్తామని గానీ, ఒక్క రూపాయి పెట్టుబడి గానీ పెట్టకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని చేసుకుంటూ ఉంటే ఏడు సంవత్సరాల తరువాత మేము మాట్లాడితే ఈ రోజు మేము రెవ్యూ చేస్తామని అంటే ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని మేము నమ్మాలా? వంద సంవత్సరాల నుంచి పేద దళితులు చేసుకునే భూములను వెనక్కు లాక్కున్నారు. ఈ ప్రభుత్వం కేటాయింపులు చేసుకునే ధన స్వామ్య వర్గాలను నయా సెజ్‌ల పేరుతో సాగిస్తున్న దోపిడీని కాపాడుతున్నది. ఖచ్చితంగా ఈ ప్రభుత్వానికి రెవ్యూ చేసే హక్కు కూడా లేదు. ఆరు సంవత్సరాలుగా పేదల పేరుతో దోపిడీని సాగించిన ఈ ప్రభుత్వం ప్రతిపక్షం కోరుతున్న విధంగా, అన్ని పార్టీలు కోరుతున్న విధంగా జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ ఒక్కటే ఈ సమస్యకు పరిష్కారం. దానికన్నా తక్కువ చర్యకు ప్రధాన ప్రతిపక్ష పార్టీగా తెలుగుదేశం పార్టీ ఒప్పుకోవడానికి సిద్ధంగా లేదు. ఈ ప్రభుత్వం అసలు స్వరూపం వెలుగులోకి వస్తుందనే ఉద్దేశంతోనే కమిటీ వేయడానికి ఒప్పుకోవడం లేదు. వాళ్లు చేసిన తప్పులను వాళ్లే రెవ్యూ చేసుకుంటే ఏ రకంగా నిజాలు వెలుగులోకి వస్తాయి. ఈ రోజు శాసన సభకు నిజాలు తెలియవలసిన అవసరం ఉంది. లక్షల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ ఆస్తులను దోపిడీ చేసి పెత్తందార్లకు, బడాబడా కంపెనీలకు కట్టబెట్టిన ఈ ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెట్టాల్సిన అవసరం ఈ శాసన సభకుంది. ఖచ్చితంగా జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ ఒక్కటే దీనికి పరిష్కారం.

శ్రీ గుండా మల్లేష్ (బెల్లంపల్లి ): అధ్యక్షా, ఈ ప్రభుత్వం మాది భూములు పంచే ప్రభుత్వమని, భూమి మా మొదటి ఎజెండా అని చెప్పి 2004 వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చింది. నేను మనవి చేసేదేమంటే పేదవాళ్లు భూములను అడిగితే కాల్పులు జరిగాయి. మేము పరిశ్రమలకు వ్యతిరేకం కాదు కానీ ఇవాళ బడా పారిశ్రామికవేత్తలకు అప్పగించే కార్యక్రమాలకు, సెజ్‌ల పేరుతో బినామీ భూములు అప్పగించే కార్యక్రమాలకు మేము వ్యతిరేకం. అదే రకంగా ఒక ఎకరాకు కోటి రూపాయల విలువ ఉంటే రూ.20 లక్షలకే దీన్ని కట్టబెట్టే విధానం ఏదైతే ఉందో ఇది పచ్చి మోసపూరితమైన విధానం. మీలో తప్పు ఉందని నేను అనడం లే దు. కానీ తప్పు ఉందా లేదా రుజువు చేసుకోవలసిన బాధ్యత మీ మీద ఉంది. అది రుజువు కావాలంటే మీరు జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ ఏర్పాటు చేయడమనేది న్యాయమైనది. దానికి ప్రభుత్వం అంగీకరించాలని మేమందరం కోరుతున్నాం. సిపిఐ పార్టీ మరొకసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది.

శ్రీ ఎమ్.శ్రీధర్ కృష్ణారెడ్డి (నెల్లూరు సిటీ): అధ్యక్షా, రాష్ట్రంలో 2004వ సంవత్సరం నుంచే కాకుండా మొత్తం మీద ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడైతే...... ఈ రోజు శంషాబాద్, బ్రాహ్మణి స్టీల్స్ గురించి అడుగుతున్నారు. అలా కాకుండా మొత్తం APIIC గానీ, సెజ్‌లు గానీ, పోర్టులకు గానీ, థర్మల్ స్టేషన్లకు గానీ, ఇండస్ట్రీస్‌కు గానీ ఎక్కడెక్కడ ఏమేమి కేటాయించారు వీటన్నింటి మీద ప్రభుత్వం తరపున మొన్ననే

ముఖ్యమంత్రి గారు ఒక రెవ్యూ చేస్తామని తెలియచేశారు. ఈ రెవ్యూ అన్నింటి మీదా చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ప్రభుత్వ భూములు ఎంతెంత కేటాయించారో అందరికీ తెలియాలి. ఎందుకంటే ఉదాహరణకు నెల్లూరులో రిలయన్స్ థర్మల్ స్టేషన్లకు ఏడున్నర లక్షల రూపాయల లెక్కన రైతుల భూములకు కట్టడం జరిగింది. కానీ ఇప్పుడు అక్కడే పోర్టు వారు గానీ, అక్కడ పెట్టే థర్మల్ స్టేషన్ వారు గానీ భూమిని ఎక్వైర్ చేసే పరిస్థితుల్లో కేవలం రెండు లక్షలు, మూడు లక్షల రూపాయలు ఇస్తున్నారు. ఈ వ్యత్యాసం ఎందుకు వస్తున్నది? ఎందువల్లనంటే రిలయన్స్‌కు ఆ సైట్ ఇచ్చి ఇప్పటికే 5 సంవత్సరాలైంది. ఆ రోజే అంత రేటుకు ఇస్తే, ఇప్పుడు రెండు లక్షలు, మూడు లక్షల రూపాయలకు భూమిని ఎక్వైర్ చేస్తున్నారు. ఇది చాలా దారుణంగా ఉంది. అదేమంటే మీరు ఇవ్వకపోతే మేము మొత్తం పెరుక్కుంటామనే పరిస్థితుల్లో ఎక్వైర్ చేసే పరిస్థితి ఉంది. హైదరాబాద్ చుట్టు ప్రక్కల ఇచ్చిన ల్యాండ్స్ విషయంలో కూడా చాలా తక్కువ ధరలకు ఇచ్చారనే అభిప్రాయం ఈ రోజు ప్రజల్లో గానీ, సభ్యులందరి లో గానీ ఉంది. కాబట్టి రెవ్యూ చేసేటప్పుడు ముఖ్యమంత్రి గారు మంత్రులతో ఒక కమిటీ గానీ లేదా శాసన సభ్యులతో ఒక కమిటీ గానీ వేయాలి. ఎందువల్లనంటే కేవలం అధికారులే కాకుండా అక్కడ ఎవరైనా సభ్యులుండి దాని మీద రెవ్యూ చేస్తే మనం భూములను దేనికి కేటాయించామో వాళ్లు ఆ భూమిని వాడుకుంటున్నారా లేదా చూసి లేకపోతే ప్రభుత్వం ఆ భూములను వెంటనే వెనక్కు తీసుకోవాలని కోరుతూ దీని మీద సరియైన అవగాహనను ప్రభుత్వం ద్వారా ప్రజలకు, అదే విధంగా సభ్యులకు కూడా తెలిసే విధంగా దీని మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది, దేనికీ వెనక్కు పోయేది లేదని చెబుతున్నారు. మేము కూడా అదే చెబుతున్నాం. మీ చిత్తశుద్ధి ఏమిటో రుజువు చేసుకోండి. ప్రభుత్వ ఆస్థులను, ప్రజల ఆస్థులను కాపాడవలసిన బాధ్యత అధికార పక్షానికి ఎంతుందో, ప్రతిపక్షాలకి కూడా అంతే ఉంటుంది. అధికారంలోకి వచ్చిన తరువాత అధికారాన్ని ఉపయోగించి కోట్ల రూపాయల విలువ చేసే వేలాది ఎకరాల భూములను కొంత మంది పెద్దలు కాజేశారు. సెజ్‌ల పేరుతో, మరొక పేరుతో ఆ రకంగా వేలాది ఎకరాలు కాజేసి చివరకు అలాంటి వాళ్లంతా తెగ బలిసి అన్నింటినీ ఆదేశించే పరిస్థితి వస్తున్నది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ అధీనంలో ఉండవలసిన భూములన్నీ కొద్ది మంది చేతుల్లోకి పోతున్నాయి. అందుకే ఈ విషయాలపైన మనం సమగ్రంగా, లోతుగా చర్చించాలని అడుగుతున్నాం. అధికారాన్ని ఉపయోగించుకుని అక్రమాలు చేశారు, ఈ భూములు అనుభవిస్తున్నారని మేమంటుంటే తిరిగి ఎవరైతే తప్పులు చేశారో, ఎవరైతే తప్పులు చేయించారో వాళ్లే మేము రెవ్యూ చేస్తామని అంటే నమ్మేది ఎట్లా? అందుకనే మీ మీద నమ్మకం లేకనే హౌస్ కమిటీ వేయమని అడుగుతున్నాం. జెఎల్‌సి వేయడానికి టెక్నికల్‌గా ప్రాబ్లమ్ అయితే హౌస్ కమిటీ వేయడానికి ప్రాబ్లమ్ ఏమిటి?

ఉ.10.30

ఎన్ని సందర్భాల్లో హౌస్ కమిటీలు వేయలేదు! ఇవాళ అధికారపక్షమే గాక, మిగతా ప్రతి పక్ష పార్టీలన్నీ కోరుతున్నప్పుడు హౌస్ కమిటీ వేయడానికి మీరెందుకు వెనకాడుతున్నారు? నిజంగా మీకు చిత్తశుద్ధి గనుక వుంటే, మీకేమీ పాపం లేకపోతే, మీరేమీ తప్పులు చేయకపోతే హౌస్ కమిటీ వేసి రుజువు చేసుకోండి. తద్వారా ఒక్కొక్క భూమికి సంబంధించిన భూముల వివరాలు, రికార్డ్స్ అన్నీ బయటకు వస్తాయి. దానిపైన లోతుగా చర్చిస్తాం. సింగరేణి కాలరీస్‌లో గుడిసెలు వేసుకుని పదేళ్ల నుంచి నివాసముంటే గుడిసెలు మొత్తం తీసేశారు. మరొకచోట కూడా ఆ విధంగా చేశారు. కానీ కొంతమంది పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు పలుకుబడి

వున్నటువంటి వాళ్లు వందల, వేల ఎకరాల ప్రభుత్వ భూములు కాజేసి, సమాజానికి చెందవలసిన భూములు కాజేస్తే వాళ్ల మీద మనం చర్యలు తీసుకోకపోతే ఎట్లా? కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ భూములన్నీ ఇచ్చారని మేము అనడం లేదు. కానీ ఈ 7 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రిగా ఎవరున్నా కూడా ఇవాళ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక అక్రమాలు, అన్యాయాలు జరిగి, అధికారాన్ని ఉపయోగించుకుని మొత్తం విలువైన భూములన్నీ కూడా కొంతమంది కాజేశారు. ఆ భూములన్నీ బయటకు రావాలి, అవి సమాజానికీ, ప్రభుత్వానికి చెందాలి. దీనిపైన ఖచ్చితంగా జెఎలిసి వేయాల్సిందే, హౌస్ కమిటీ వేయాల్సిందే. దీని విషయంలో మీరు వెనక్కుపోకండి. మీ చిత్తశుద్ధి ఏమిటో జెఎలిసి గాని, హౌస్ కమిటీ గాని వేసి రుజువు చేసుకోండి. ఆ రకంగా ముందుకు రావాలే తప్ప, మాకు చిత్తశుద్ధి వుంది గాని, కమిటీ మాత్రం వేయమనంటే మీ చిత్తశుద్ధిని మీరెట్లా రుజువు చేసుకుంటారు? మీకు నిజంగా చిత్తశుద్ధి వుంటే, కమిటీ వేసి మా తప్పేమీ లేదని రుజువు చేసుకోండి.

డా. జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ఈ అంశాన్ని కేవలం ఈ వేళ ఈ సభకు పరిమితం చేయడం కాదు. 1991 లో ఈ దేశంలో ఆర్థిక సరళీకరణ వచ్చిన తరువాత, లైసెన్సుల రాజ్యం అంతమైన తరువాత ప్రధానంగా ప్రభుత్వం దగ్గర వున్నటువంటి విచక్షణాధికారం ఏమిటంటే సహజవనరులను ఊరికే కేటాయిస్తామన్నది. తీర ప్రాంతంలో ఏ రకంగా భూములు అలోకేట్ చేస్తున్నామన్న విషయంపై మొన్న ఈ మధ్యనే ఈ సభలో ఒక చర్చ జరిగింది. ఒక మోనోపోలి. అలాగే అంతకుముందు ఓబుళాపురం మైన్స్‌ను గురించి చర్చ జరిగింది. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్‌డ్ అన్న పేరుతో ఇష్టమొచ్చినట్లు భూములు ఇవ్వడం. జాతీయస్థాయిలో ఇప్పుడు దేశంలో మరో పెద్ద చర్చ ఉధృతంగా జరుగుతోంది. స్పెక్ట్రమ్ అని మరొక సహజ వనరులను ఇష్టమొచ్చినట్లు ఏ పద్ధతులూ, ప్రమాణాలూ పాటించకుండా ఇచ్చేయడమన్నది. మొట్టమొదటిగా దీనివల్ల చాలా పరిమితమైనటువంటి సహజ వనరులు, మళ్లీ, మళ్లీ సృష్టించలేని సహజ వనరులు కొందరి చేతుల్లోకి ప్రభుత్వం కారణంగా పోతున్నాయి. లైసెన్సు రాజ్యం వున్నప్పుడేమో లైసెన్సులు పోటీ లేకుండా కావాల్సిన వాళ్లకిచ్చాం. అస్మదీయులకు లైసెన్సులు ఇచ్చాం. అదే తస్మదీయులైతే, వాళ్లకు సామర్థ్యమున్నా, ఏ పోటీ లేకుండా సమాజానికి నష్టం కలిగించేటట్లుగా వాళ్లకివ్వకుండా ఆపేశాం. ఇప్పుడేమో సహజవనరులు మన దగ్గరున్నాయి కాబట్టి, ఇష్టమొచ్చిన వాళ్లకు ఇష్టమొచ్చినట్లు కేటాయిస్తున్నాం.

రెండవది అధ్యక్షా. భూమి కావొచ్చు, ఇతర సహజ వనరులు కావొచ్చు. కేవలం కొందరికి ఇష్టమైనవాళ్లకు వెళ్లడం మాత్రమే కాదు, ఒక్కసారి వారి చేతికి చిక్కిన తరువాత స్పెక్యులేటెడ్ వెల్త్ పెరుగుతుంది. స్పెక్ట్రమ్‌లో ఏం జరిగింది? స్పెక్ట్రమ్ కేటాయించాక నెల రోజుల్లోనే ఐదు, పది రెట్లకు అమ్ముకున్నారు. అలాగే ప్రభుత్వం భూములు కేటాయించగానే, లేదా ప్రభుత్వం సేకరించగానే విలువ విపరీతంగా పెరిగిపోతోంది, కొందరి చేతికి అప్పనంగా లాభాలు వస్తున్నాయి. మూడవది, రాజ్యాంగంలోని మన ఆదేశిక సూత్రాలు చెబుతున్నదేమంటే వీలైనంతవరకు ఈ ఆర్థిక కేంద్రీకరణను మనం తగ్గించాలని. ప్రజల వనరుల్ని కొంతమంది చేతుల్లో పెట్టేసి, పూర్తిగా కేంద్రీకరణకు మనం గురి చేస్తున్నాం. నాలుగవది, ఈ విచక్షణ వల్ల పోటీ లేకుండా పోవడం చేత పూర్తిగా వినియోగదారులు నష్టపోతున్నారు. మీరు కొన్ని కీలకమైన వనరులు అంటే ఒక ఐరన్ ఓర్ మైనింగ్ కావొచ్చు, తీర ప్రాంతం కావొచ్చు, కీలకమైన భూమి కావొచ్చు ఒకరి చేతుల్లో పెడితే తిరిగి మరొకరి చేతుల్లోకి అవి వచ్చే అవకాశం లేదు. ఇక పోటీ లేదు. పోటీ లేనప్పుడు వినియోగదారుడు నష్టపోతున్నాడు, ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోంది.

ఇక మరో అంశం అధ్యక్షా. ఒకవేళ నిజాయితీగా ఇవ్వాల్సిన అవసరమున్నా కూడా ఒక ఇన్ఫోసిస్ కావొచ్చు, మరొక కంపెనీ కావొచ్చు. కానీ ఇష్టమొచ్చినట్టు భూములివ్వడం మొదలుపెట్టాము. ఆ తప్పులు ఒక అధికారిగా నేను కూడా చేశాను. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ తీసుకుంటే 26 వేల ఎకరాల భూమినిచ్చాం. అదే ప్రమాణం, అదే కెపాసిటీతో వున్న స్టీలు ప్లాంటు కొరియాలో కేవలం 300 ఎకరాల్లో వుంది. అంటే తెలిసో, తెలియకో ఇష్టమొచ్చినట్లు భూమిని ఇచ్చాం. కానీ భూమి పరిమితమైన వనరు అయినప్పుడు, కొందరి చేతుల్లోకి ఇష్టమైనట్లు ఇచ్చేస్తే, రేప్పొద్దున ప్రజలకు, ప్రభుత్వానికి కావాలన్నప్పుడు అది ఉపయోగపడటం లేదు. మరీ ఇటీవల 5, 10 సంవత్సరాల కాలంలో ఈ దేశంలో సహజ వనరులు అవినీతికి కేంద్ర బిందువులు అయిపోయాయి. అందుచేత, ఇది కేవలం ఎవర్నో ఆరోపించడం కోసం కాదు, తప్పులెన్నడం కోసం కాదు. ఈ విధానం మొత్తాన్ని సమగ్రంగా, లోతుగా అధ్యయనం చేయడం, వివరాలను బయట పెట్టడం, తప్పులు జరిగితే సవరించే ఏర్పాట్లు చేయడం, ఎందుచేతనంటే ఇవేవీ కూడా ఇర్రివర్సబుల్ కాదు. మనమిచ్చింది మనం తీసుకోవచ్చు. ప్రజలు కోల్పోయిన దాన్ని తిరిగి తీసుకోవచ్చు. ఈ దేశంలో ప్రైవేటు ఆస్తులనే మనం సేకరిస్తున్నప్పుడు, చట్టబద్ధంగా ఎవరికీ కూడా ప్రాపర్టీ రైట్ మీద రాజ్యాంగబద్ధమైన హక్కు కానప్పుడు, అది ఫండమెంటల్ రైట్ కానప్పుడు మనం ఇచ్చింది మళ్లీ మనం తీసుకోవచ్చు. There is a possibility of corrective action.

రెండవది, రేప్పొద్దున ఎలా చేయాలా అన్న విధానాలను జాగ్రత్తగా పరిశీలించవచ్చు. మూడవది, ప్రభుత్వం ఏమన్నా గట్టి చర్యలు తీసుకోవాలంటే, సభ నుండి గట్టి మద్దతు పార్టీలకు అతీతంగా వస్తుంది. ఈ ఉద్దేశంతో అధ్యక్షా.. ఖచ్చితంగా చాలా లోతైన పరిశీలన కోసం భూమి, దానికి సంబంధించిన మొత్తం సహజ వనరులు, వాటి కేటాయింపులు, భూముల్ని ప్రైవేటుపరం చేయడం వంటి అంశాలను విస్తృతమైన ప్రాతిపదికగా తీసుకుని, దాన్ని అధ్యయనం చేయడానికి సభా సంఘాన్ని వేసినట్లయితే, పార్టీలకు అతీతంగా ఈ సభలో చర్చ జరపొచ్చు. ప్రజల్లో వున్న సందేహాలను నివృత్తి చేయొచ్చు. ఈ వనరుల సద్వినియోగం కోసం దారులు వేయొచ్చు, ఆర్థికాభివృద్ధికి బాటలు వేయొచ్చు. అందుచేత ప్రభుత్వం భేషజాలకు పోకుండా, పక్షపాత ధోరణి లేకుండా, సామరస్య ధోరణిలో ఖచ్చితంగా సహజ వనరుల విషయంలో సభా సంఘం అవసరం. దయచేసి ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరేదేమంటే.. వారిప్పటికే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు, అందుకు సంతోషం. వారికి ఊతమివ్వడానికి పనికొస్తుంది కాబట్టి, తప్పనిసరిగా సభా సంఘం వేయడానికి ముందుకు రావాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి (అంబర్‌పేట) : అధ్యక్షా, గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రంలో ప్రభుత్వ భూములను, ప్రైవేటు భూములను, ఈవెన్ దళితులకిచ్చిన అసైన్డ్ భూములను కూడా ప్రభుత్వం పరిశ్రమల పేరుతో, సెజ్‌ల పేరుతో అనేకమైన ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేయడం జరిగింది. హైదరాబాదు నడిబొడ్డున వున్నటువంటి గాంధీ మెడికల్ కళాశాలకు సంబంధించి ఏదైతే సుమారు 7 ఎకరాల స్థలం వుందో, అది డిఎల్ఎఫ్ కంపెనీకిచ్చారు. ఈ రోజు ప్రభుత్వ కార్యాలయాలేమో రెంటుకు వుంటున్నాయి. హైదరాబాదు సిటీలో కొన్ని లక్షల రూపాయలు రెంటుకు కడుతున్నాము. మరి ఈ రోజు హాస్టల్స్ రెంటుకు వుంటున్నాయి. హైదరాబాదు సిటీ సెంటర్లో సెక్రటేరియట్ దగ్గర, మన అసెంబ్లీ దగ్గరున్నటువంటి ఏడెకరాల స్థలాన్ని బ్యూటీ పార్లర్లకు, మసాజ్ సెంటర్లకు, ఐమాక్స్‌ల కోసం, షాపింగ్ మాల్‌ల కోసం ప్రభుత్వ భూములను డిఎల్ఎఫ్ అనే కంపెనీకి కట్టబెట్టారు. డిఎల్ఎఫ్ కంపెనీకి ఢిల్లీలో ఏ రకమైన సంబంధాలున్నాయనేది మనం చూశాం. ఆ రకంగా డిఎల్ఎఫ్ కంపెనీకి ఆ భూమిని ఏ రకంగా ధారాదత్తం చేశారో మనం చూస్తున్నాం. కాబట్టి ఈ రోజు సముద్ర తీర ప్రాంతాన్ని ఏ రకంగా ప్రైవేటు పరం చేస్తున్నారు, ఈ రోజు ప్రభుత్వ భూములను రహేజా, ఎమ్ఆర్ఎఫ్

కంపెనీలకు ఏ రకంగా ఇస్తున్నారో చూడొచ్చు. ఈ యొక్క కంపెనీలకు ప్రభుత్వ భూములు ధారాదత్తం చేయడం జరుగుతోంది.

గతంలో మనదేశంలో భూ సంస్కరణలు అములుచేయడం జరిగింది. భూ సంస్కరణలు అమలుచేసి, పేద వాళ్లకు భూమిని పంపిణీ చేయాలని ఆలోచన చేసినప్పుడు ఈ రోజు మన దేశంలో కొత్త రకమైన జమీందారీ వ్యవస్థను ప్రవేశపెడుతున్నారు. ఒక్కొక్క వ్యక్తికి వందల, వేల ఎకరాల భూములు దారాదత్తం చేసే పరిస్థితి వస్తున్నది. ఖచ్చితంగా ఈ వ్యవస్థలో వ్యక్తులెవరు, ఏ పార్టీ, ఏ ప్రభుత్వమన్నది కాకుండా ఈ రోజు ప్రభుత్వ  భూముల్లో ఎవరికైనా అధికారముందంటే, కేవలం పేదలకు మాత్రమే వాటిపై అధికారముంటుంది తప్ప, పెద్ద, పెద్ద పారిశ్రామికవేత్తలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఈ భూములను ధారాదత్తం చేయడమనేటటువంటి హక్కూ, అధికారం రాజ్యాంగంలో ఎవ్వరికీ ఇవ్వలేదు. ఖచ్చితంగా దీనికి సంబంధించి సమగ్రమైన న్యాయ విచారణ జరిపిస్తారా, ఏ రకంగా జరిపిస్తారో తెలియజేయాలి. ముఖ్యమంత్రి గారు మొన్న చెప్పినట్లు మీరు సమీక్ష చేస్తామనంటే, ఇదే యంత్రాంగంతో మీరు సమీక్ష చేస్తే లాభం లేదు. ఈ యంత్రాంగం ఏదైతే వుందో, ఈ యంత్రాంగమే పూర్తిగా భూములు కట్టబెట్టింది.

నేను ఇదే శాసన సభలో నా కాన్‌స్టిట్యూయెన్సీలో వున్న గాంధీ మెడికల్ కళాశాలకు చెందిన భూముల విషయంలో ఎంత ఇబ్బంది పడి, ఎంత పోరాటం చేసినా కూడా వినకుండా ఆ రోజు ఎంఆర్ఎఫ్ కంపెనీకిచ్చారు. మినిస్టర్ గీతారెడ్డి గారు నాకు కాగితం పంపించారు. అక్కడేం చేస్తున్నారు అధ్యక్షా? మసాజ్ సెంటర్లు, బ్యూటీపార్లర్లు నడుపుతున్నారు. ఇదా అధ్యక్షా? ఇది ఈ ప్రభుత్వ హయాంలో గీతారెడ్డి గారున్నప్పుడే భూమి ఇచ్చారు. కాబట్టి, నేను చెప్పేది అదే. టూరిజం డిపార్టుమెంటు ద్వారా ఆ భూమిని అలాట్ చేశారు. ఈ రకంగా చాలా వున్నాయి. దీనికి సంబంధించి సమగ్రమైనటువంటి దర్యాప్తు జరపాల్సిన అవసరముంది. పేదల భూములేవైతే వున్నాయో, ఈ రోజు అనేకమైనటువంటి ప్రాంతాల్లో అసైన్డ్ భూములు, కాకినాడలో గత అనేక సంవత్సరాలుగా వున్నటువంటి 16 గ్రామాలు.. ఈ రోజు పేదవాళ్లు కాబట్టి, వాళ్లకు నోరులేదు కాబట్టి, వాళ్లు ఏ రకంగానూ సంఘటితం కాలేరు కాబట్టి, ఆ 16 గ్రామాలను తొలగించి ఒక ఎస్ఈజెడ్‌కి ఇచ్చారు. పచ్చటి పొలాలవి. కాబట్టి ఈ రకమైన ఆలోచన విధానం పోవాల్సిన అవసరముంది. అవసరమైతే చట్టంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరముంది. ప్రభుత్వం పనికిరానటువంటి భూములను మాత్రమే ఈ రకమైన వ్యవస్థకు ఇవ్వాలే తప్ప, పచ్చటి పంట పొలాలు వుండే భూములను ఈ రకంగా ప్రైవేటు వ్యక్తులకు, పారిశ్రామిక వేత్తలకు ధారాదత్తం చేసేటటువంటి విధానం నుండి సమగ్రమైన మార్పులు చేయాలి, ఇచ్చినటువంటి భూములన్నీ కూడా రెవ్యూ చేయాలి. దీనికి సంబంధించినటువంటి ఆలోచన చేయాల్సిందిగా నేను భారతీయ జనతాపార్టీ తరఫున కోరుతున్నాను.

ఉ.10.40

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర ఎస్.సి.) ః అధ్యక్షా, చాలా సంతోషం. ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారు మాట్లాడుతూ, దళితులకు సంబంధించిన భూములను ఈ రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తీసుకొని బహుళజాతి సంస్థలకు, సామ్రాజ్యవాద శక్తులకు కట్టబెట్టారు, ఇటువంటి ప్రభుత్వాన్ని ఎంక్వయిరీ కోసం మేము అడుగుతుంటే – రెవ్యూ చెస్తామని మాయ మాటలు చెప్పి మూసివేసే పరిస్థితుల్లో ఉన్నారు, కాబట్టి మాకు హౌసు కమిటీ కావాలని అడుగుతున్నారు. చాలా సంతోషం అధ్యక్షా, దొంగలే దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉంది.

(అంతరాయం)

మరొక గౌరవ సభ్యుడు మరొక మాట కూడా అడిగారు అధ్యక్షా, కిరణ్ కుమార్ రెడ్డి గారికి..

(అంతరాయం)

ఎస్ నేను చెబుతా వినండి.

(ఈ సందర్భంలో టీడీపీ పార్టీకి చెందిన కొందరు గౌరవ సభ్యులు దొంగలు అనే మాటను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతూ గౌరవ సభాపతి పోడియం వద్దకు దూసుకొని వచ్చి, సభా సంఘాన్ని వేయాలి అంటూ నినాదాలు చేయసాగారు)

(సీపీఐ, సీపీఎం మరియు బీజేపీ పార్టీల నాయకులు వారి స్థానాలలో నిలబడి "దొంగలు " అనే మాటను విత్‌డ్రా చేసుకోవాలని గౌరవ ఉప సభాపతి గారికి విజ్ఞప్తి చేయ సాగారు)

నేను సామెతగా మాత్రమే ఆ మాట చెప్పాను. దయచేసి పూర్తిగా వినండి.

(అంతరాయం)

మాదాపుర్‌లో అనేక సంవత్సరాల క్రితం దళితులకు కేటాయించిన అత్యంత ఖరీదైన భూములను హైటెక్ సిటీ పేరు మీద మీరు వెనక్కి తీసుకొని, బహుళజాతి కంపెనీలకు, సామ్రాజ్యవాద శక్తులకు కట్టబెట్టింది మీరు. ఇది ఇందిరమ్మ రాజ్యం ఈ రాజ్యంలో పేద వాళ్లకి ...

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఆయన స్పెసిఫిక్‌గా ఎవరినో ఉద్దేశించి ఆ మాటను ఉపయోగించలేదు.

(అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : నిరుపేద ప్రజలకు భూములను పంపిణీ చేయాలనే ఆలోచన చేసి, ముందుకు వచ్చిన మా ప్రభుత్వం మీద మీరు అభాండాలు వేయాల్సిన అవసరం గానీ, నీతి వాక్యాలు చెప్పాల్సిన అవసరంగానీ లేదు.

(అంతరాయం)

దొంగలే దొంగలని అరిచినట్లుందని నేను కేవలం సామెత కోసం మాత్రమే చెప్పాను. ఎందుకు చెప్పానంటే...

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఆ మాట అనలేదు.

(అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : మీరు నిజంగా ఆ మాట గురించే బాధ పడుతున్నట్లయితే, నేను ఆ మాటను విత్‌డ్రా చేసుకుంటాను. కానీ, తప్పనిసరిగా మీరు చేసిన తప్పిదాలను సభాపతి గారి ద్వారా ఈ సభకు, ఈ రాష్ట్రానికి తెలియజేయాల్సిన అవసరం ఉంది.

(At that juncture, some of the Hon'ble Members belonging to TDP raised slogans like "we want Joint Legislative Committee")

MR.DEPUTY SPEAKER : I have given you time. I have given you opportunity. Please go back to your seats.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్ .కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఈ నెల 8వ తేదీ నాడు, నిండు సభలో అత్యంత ధైర్యంగా చెప్పారు. కారణమేమంటే, ఇది ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న ముఖ్యమంత్రిగా, మాకు సంక్షేమ రాజ్యం, శ్రేయోరాజ్యం ప్రధానంగా మా గౌరవ ముఖ్యమంత్రి గారు పని చేస్తున్నారు. అందుకే అత్యంత ధైర్యంగా మా ముఖ్యమంత్రి గారు చెప్పగలిగారు.

(ఈ సందర్భంలో టీడీపీ పార్టీకి చెందిన సభ్యులు స్పీకర్ పోడియం వద్దనే నిలబడి " సభా సంఘాన్ని వేయాలి" అంటూ నినాదాలు చేయసాగారు)

అంతేకాదు, నేను మరొక విషయం కూడా చెప్పదలచుకున్నాను. కేవలం 11శాతానికే అత్యంత ఖరీదైన భూములను ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించింది మీరు, మేము కాదు. అంతేకాదు...

(అంతరాయం కొనసాగింది)

MR.DEPUTY SPEAKER : Please go back to your seats. He has already withdrawn. Please call back your Members (pointing towards the Main Opposition Leader).

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, దళితుల కోసం కేటాయించిన భూముల్ని ఎవరైతే వెనక్కి తీసుకున్నారో, వాళ్లే ఈ రోజు దళితుల కోసం కేటాయించిన భూముల్ని వెనక్కి తీసుకున్నారని మా మీద అభియోగాలను మోపుతుంటే, తప్పనిసరి పరిస్థితుల్లో సామెత ప్రకారం ఆ మాట చెప్పాను. వారు దళితుల భూములను వెనక్కి తీసుకున్నారు, అది వాస్తవం, అందులో రెండవ ఆలోచన లేదు. వారు చేస్తే అది అభివృద్ధి – మేము చేస్తే ధారా దత్తం చేసినట్లా .. వారు హైటెక్ సిటీకి భూములు కేటాయిస్తే, అది రాష్ట్ర అభివృద్ధి – మేము ఇన్‌ఫ్రాటెక్ కోసం కేటాయిస్తే అది అభివృద్ధి కాదన్నట్లా.. వారు సముద్ర తీరాన కొన్ని కోట్ల రూపాయల

ఖరీదైన భూములను సినిమా స్టూడియోలకి ధారాదత్తం చేస్తే అది అభివృద్ధి – మేము రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తే – అది అభివృద్ధి కాదని చెప్పడం కరెక్టు కాదు. దయచేసి మా ప్రభుత్వం ఎప్పుడు కూడా నిరుపేద ప్రజల కోసం ఉన్న ప్రభుత్వం అని గుర్తించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఈ సందర్భంలో టీడీపీ పార్టీకి చెందిన సభ్యులు " జేపీసీ వేయాలి " అంటూ నినాదాలు చేసారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చునట్లయితే ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు. Please go back your seats. మీరందరూ దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంలో టీడీపీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం దగ్గర నుండి వారి స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి : అధ్యక్షా, గత రెండ్రోజుల నుండి బ్రాహ్మణి ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేటు లిమిటెడ్ అంశం గురించి ఏదైతే జరుగుతుందో, నేను మొన్న ఒక డిస్కషన్ సందర్భంలో, పోర్ట్స్ గురించి వచ్చినప్పుడు తీరప్రాంతాన్ని ఏ విధంగా వాడుకోవాలో నేను తెలియజేసిన దానిని, మీలో కొందరు mis-interpret చేసుకుంటున్నారు. డెసిషన్‌ను రెవ్యూ చేస్తానని చెప్పానని మీరనుకుంటున్నారు. నేను డెసిషన్‌ను రెవ్యూ చేస్తానని చెప్పలేదు. పాలసీని రెవ్యూ చేయాలని చెప్పాను. Not the decision of individual, డెసిషన్ ను రెవ్యూ చేస్తానని చెప్పలేదు. ఖచ్చితంగా పాలసీ మొత్తాన్ని రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది. ఫలాన పరిశ్రమను ఏర్పాటు చేయడం కోసం, ఒక ఓడ రేవు ఏర్పాటుకు, లేక ఒక ఐటీ సంస్థ ఏర్పాటు చేయడానికి ఎంత భూమి అవసరం? ఎంత ఇస్తున్నాం? ఎంత ఇచ్చాం? ఇటువంటి అంశాలన్నింటినీ రెవ్యూ చేసి, ఒక పద్ధతి ప్రకారం చేస్తాము. ఆ పాలసీలో ఏవైతే fit in అవుతాయో, మనం ఎవరిపైన కూడా ద్వేషంగా, కక్ష సాధింపుగా వ్యవహరించాల్సిన అవసరం లేదు. ఎవరికో ఫేవర్ చేయాల్సిన అవసరం కూడా ఈ ప్రభుత్వానికి అంతకంటే లేదని స్పష్టంగా హామీ నిస్తున్నాను.

ఆ పాలసీ గురించి ఇప్పటికే ఒకటి రెండు రెవ్యూ మీటింగులను కూడా రెవెన్యూ డిపార్ట్‌మెంటు వారు ఏర్పాటు చేసారు. అలాగే, రెవెన్యూ మంత్రిగారు కూడా ఇంతకుముందే ఒక మీటింగును నిర్వహించడం కూడా జరిగింది. కొంచెం సమయం పడుతుంది. ఎందుకంటే, ఆ పాలసీ చేసేటప్పుడు ఈ అంశానికి సంబంధించిన ఎక్స్‌పర్ట్స్‌ని పిలిచి, వారి సలహాలను కూడా తీసుకుంటామని, ఆ రోజు హౌసులో చెప్పాను. అలాగే, అన్ని ప్రతిపక్ష పార్టీల నాయకుల సలహాలను కూడా ఖచ్చితంగా తీసుకోవడం జరుగుతుంది. ఆ పాలసీలో ఏవైతే ఫిటిన్ అవుతాయో వాటిని కొనసాగించడం జరుగుతుంది, ఏవైతే ఫిటిన్ కావో వాటిని రెవ్యూ చేయడం జరుగుతుంది. నేను రెవ్యూ చేస్తానన్నది, It is a policy decision. ఎంత భూమి అవసరం? మనం ఎంత భూమిని కేటాయిస్తున్నాం? ల్యాండ్ బ్యాంక్‌ను మనం పెట్టుకోకుండా వేరే వాళ్లకు ఎందుకు ధారదత్తం చేస్తున్నాము? See let us be very clear. దేశంలో ఎక్కడైతే ప్రభుత్వాలున్నాయో, ఏ పార్టీ ప్రభుత్వంలో ఉందో, అన్ని ప్రభుత్వాలు కూడా ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నాయి. మీరు మా పైన మేము మీ పైన బురదజల్లు కోవడం కరెక్ట్ కాదు. There are a lot of decisions and most of them - మీ ప్రభుత్వం తీసుకున్నవి మేము కంటిన్యూ చేయడం జరిగింది, కొన్ని మీరు చేసిన వాటి కంటే ఎక్కువ చేశారు, కొన్ని మీరు చేసిన వాటికంటే తక్కువ చేశారు. కాబట్టి, మొత్తం పాలసీ గురించి ఒక రెవ్యూ జరగాల్సిన అవసరముంది. కొంచెం సమయం

పడుతుంది. ఆ రెవ్యూ చేసే సమయంలో ఖచ్చితంగా మీ సలహాలను, సూచనలను తప్పకుండా తీసుకుంటామని స్పష్టంగా హౌసులో చెప్పాను, మరలా కూడా reiterate చేస్తున్నాను. మీకు ఈ అంశం పైన, ఒక వేళ...

( సభ్యులు శ్రీ ఎం. లింగారెడ్డి ద్వారా అంతరాయం)

MR.DEPUTY SPEAKER : It is not proper. Please sit down.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్‌రెడ్డి : ఈ అంశం మీద ఏదైతే మీరు రెండు మూడు రోజుల నుండి అడుగుతున్నారో, ఒక వేళ మీకు స్టేట్‌మెంటు కావాలంటే, సోమవారం రోజు స్టేట్‌మెంటు కూడా ప్రభుత్వం నుండి ఇవ్వడం జరుగుతుంది. Over-all policy అన్నప్పుడు, ఈ ఫీల్డ్‌లో ఎక్స్‌పర్ట్స్‌గా ఉన్న వారందరి సలహాలను, మీ అందరి సలహాలను కూడా తీసుకొని, ఆ పాలసీని చేయడం జరుగుతుంది. Government is very sincere, Government is committed. ఈ ల్యాండ్స్ ఏవైతే ఉన్నాయో అది జుడీషియస్‌గా ఇవ్వాలి, ఎంత అవసరమో అంతే ఇవ్వాలి, ధారదత్తం చేసే దానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదని స్పష్టంగా తమరి ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను.

ఉ.10.50

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) : అధ్యక్షా, మూడు రోజుల నుండి బ్రాహ్మణి ఇన్‌ఫోటెక్‌కి సంబంధించి మాట్లాడుతున్నారు. దాదాపు 250 ఎకరాల భూమికి సంబంధించింది. వారికి కేటాయించిన భూమిని వారు వినియోగించుకోకుండా వేరే వారికి ట్రాన్స్‌ఫర్ చేయడం, జరిగింది. ఈ ఎంఆర్., డెవలపర్స్.....

MR. DEPUTY SPEAKER: No. No. Opinion is being taken now. If you want to add anything, please do it. Please don't go into the subject.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : నేను ఒపినీయన్ చెప్పడం లేదు. సబ్జక్ట్ మీద పోవాలని కాదు. తమరు అర్థం చేసుకోవాలి. ఈ రోజు ఆ అవినీతి మీద పార్లమెంట్‌లో, శాసన సభలో అన్ని చోట్ల చర్చ జరుగుతోంది. ఈ రోజు విలువలు పూర్తిగా, దారుణంగా పడిపోయాయి. నిన్న శాసన సభలో చర్చ జరిగింది. రాజకీయాల గురించి మాట్లాడడం లేదు. అల్టిమేట్‌గా పెద్దలు ఇందులో ఉన్నారు. సహజవనరులైన భూములను వారి ఇష్టానుసారంగా కావలసిన వారికి ఇచ్చి పెద్ద ఎత్తున కేటాయింపులకు పాల్పడుతున్నారు. మా పార్టీ తరఫున చెప్పాము. ఒక జాయింట్ లెజిస్లేచర్ కమిటీని వేయమని చెప్పాము. ఇది కొత్త సాంప్రదాయం కాదు. ముఖ్యమంత్రి గారిని తమ ద్వారా అడిగేదేమంటే, పాలసీ గురించి మాట్లాడుతున్నామని వారంటున్నారు. పాలసీని వారిని నిర్ణయించమనండి. ఎవరి వద్ద భూమి ఉంటే దానిని తీసుకోమనండి. ఈ **భూములకు సంబంధించిన అవకతవకల గురించి మాట్లాడుతున్నాము. కొన్ని వేల కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. పెద్దలు కూడా చెప్పారు. వాస్తవాలను బయటకు తీసుకురావాలి. అందుకుగాను జె.ఎల్.సి.,ని డిమాండ్ చేస్తున్నాము. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, పాలసీ గురించి మాట్లాడుతున్నారు. ప్రభుత్వం పాలసీని నిర్ణయించుకోవచ్చు. దానికి అబ్జక్షన్ లేదు. నిర్ణయించమనండి. ఆలోచన చేయమనండి. వైలేషన్ ఉంటే పాలసీ ప్రకారంగా ఆక్ట్ చేయమనండి. భూ కేటాయింపులలో, ప్రభుత్వ భూ సేకరణలో రైతు భూములను తీసుకోవడం, ఎస్ఇజడ్‌లకు కేటాయించడం, భూ మినహాయింపులు, మొదలైన విషయాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయి. కొన్ని వేల, కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం**

జరిగింది. ఆ విషయాలను చెబుతున్నాము. ముఖ్యమంత్రి గారు చెప్పింది కాదు. ఈ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు, భూముల విషయాల మీద జె.ఎల్.సిని వేయమనండి. వాస్తవాలు ముందుకు వస్తాయి. చర్య తీసుకునే అధికారం వారికి ఉంది. పార్లమెంట్‌లో చూశారు.

( అంతరాయం )

మేము చాలా స్పష్టంగా డిమాండ్ చేసేదేమంటే, జెఎల్‌సిని వేయమనండి. ప్రభుత్వం మీద ఒత్తిడి చేస్తున్నాము. జెఎల్‌సిని వేయవలసిందిగా తమ ద్వారా డిమాండ్ చేస్తున్నాము.

**శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి:** మంత్రి గారు లేరని తమ ద్వారా వారిని కోరేదేమంటే, దీనికి సంబంధించి స్టేట్‌మెంట్‌ని సోమవారమో, మంగళవారమో ఇవ్వడం జరుగుతుంది. If you want a discussion on the subject, we will have a discussion on that. మాకు చర్చ అవసరం లేదంటే It is unfortunate. ఒక వేళ ఈ అంశం మీద చర్చ కావాలంటే మంత్రి గారు లేరు కాబట్టి, సోమవారమో, మంగళవారమో వారికి అనుకూలమైన రోజు చర్చను పెట్టుకుందాము. We will have a discussion on the subject.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

MR. DEPUTY SPEAKER: You leave it at that.

SRI N. KIRANKUMAR REDDY: Prove or un-proven after discussion we will know. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. I request the Hon'ble Members to cooperate. మంత్రి గారు లేరు కాబట్టి సోమవారమో, మంగళవారమో వారి అనుకూలాన్ని బట్టి చర్చించుకుందాము.

MR. DEPUTY SPEAKER: Yes, we can wait for the Government to make a Statement. After the Government places its Statement in the House, we can continue discussion. I think, it is very fair. The Government has come forward. It should be considered.

(At that juncture some of the Members belonging to TDP went to the Podium raising slogans like 'We want JLC')

MR. DEPUTY SPEAKER: You must cooperate. డెలిబరేట్‌గా సభలో ఈ విధంగా చేయడం మంచిది కాదు. This is not proper. This is not proper. Government has come forward. Government has agreed to give a Statement on Monday. We can have a discussion.

(Sloganeering continued throwing the House into pandemonium)

MR. DEPUTY SPEAKER: This is not proper. You can't go on like this. చర్చించుకునేటప్పుడు మీ డిమాండ్ మీరు రైజ్ చేయవచ్చు. ముందుగా ప్రభుత్వం నుండి స్టేట్‌మెంట్‌ని రానివ్వండి. స్టేట్‌మెంట్ వచ్చిన తరువాత మీ డిమాండ్‌ను రైజ్ చేయవచ్చు. To break the deadlock, Government has come forward.

(Members belonging to TDP were persistent in their demand for JLC)

MR. DEPUTY SPEAKER: You can't dictate like this to the House. You can't dictate to the House. Government has come forward. Statement will be placed on Monday. Then discuss about it and then raise a demand again.

(Members belonging to TDP were continuing with their demand for JLC)

MR. DEPUTY SPEAKER: This is not correct. Please go back to your seats. This is not proper. This is not proper. This is not the way to conduct the Assembly proceedings. To break the deadlock, Government has come forward and wants to give a Statement. You must accept that.

(Members belonging to TDP were coherently demanding for JLC)

MR. DEPUTY SPEAKER: The House is adjourned for Half-an-Hour.

(The House then adjourned at10.57 AM)

ఉ.11.50

( సభ తిరిగి ఉదయం గం.11.58 ని.లకు ప్రారంభమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు).

* * *

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

MR. DEPUTY SPEAKER: I am surprised that you are insisting on that. Please go through the rule position. Yes, there is nothing like J.L.C.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగు దేశం పార్టీకి చెందిన సభ్యులు, సర్వ శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు, పయ్యావుల కేశవ్, ప్రత్తిపాటి పుల్లారావు, శ్రీమతి టి. వనిత, శ్రీమతి హెచ్. హేమలత తదితరులు వారి స్థానాల్లో నిల్చొని "జె.ఎల్.సి.ని వేయాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు).

MR. DEPUTY SPEAKER: Papers included in the Agenda are deemed to have been laid.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రం

1. "A copy in each of the Notifications issued in G.O.Ms.Nos.1373, 1374 and 1375, Revenue (Ex.III) Department, dated 15-11-2010, as required under Section 72(4) of the Andhra Pradesh Excise Act, 1968.

(INTERRUPTIONS)

Yes. I will just take the opinion of Mr. Owaisi also.

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

మ.12.00

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Hon'ble Deputy Speaker Sir, all the political parties were given the opportunity and in that regard we are also availing

this opportunity of airing our views on this issue. A demand has been made by the Opposition party and also by other small parties for constituting a Joint House Committee of both Legislatures i.e., Council and the Assembly. Sir, in that regard I would like to mention one thing and I hope all the other political parties would also support. When we are talking about the Government lands being allocated to SEZs and other private companies in that more than the allotment of Government lands, the lands which were allotted were wakf lands. The land near Hussain Shahvali Darga where Microsoft, Wipro, Lanco, etc are situated 1600 acres of wakf land was allotted. Not only that Sir yesterday also this House had questioned about Hinduja Power plant. The Land which is allotted to Hinduja for power plant is also wakf land. The land allotted to NTPC is also wakf land. Many lands allotted for Rajiv Gruhakalpa were wakf lands. Like Alamgiri mosque, Visakapatnam 2100 acres, Hazrat Maqdoom Biabani, Alur mandal 1600 acres, Shahraju Hussain Quatal Rahamatulla Dargah 580 acres, Jame Nizamia 500 acres and then Dargah Hussain shahvali, Guntapalli village 1400 acres in that lot of land has been allotted, Jamia mosque grave yard Narsapur mandal it is again 100 acres of land which has been allotted. Jamia mosque Guntur 200 acres that land also has been allotted 100 acres for SEZs. Fakir Mullah Darga in Saroor Nagar mandal 200 acres of land was allotted.

I think when this Joint Legislative Committee would be constituted it should also address to the issues of allotment of Wakf lands. Sir, the most important thing is that this House Committee should not be again the same House Committee that what we had earlier like House Committee on Wakf properties, House Committee on Nizam Sugars Limited, etc. So many House Committees were constituted. Political parties were successful in forcing the Government to constitute House Committees but later on nothing had happened on the findings of the House Committee. The Report submitted by the House Committee on Nizam Sugars Limited is still pending. Nothing has happened. Like this, there are many House Committee Reports which are still pending. The House Committee which is now going to be constituted should not be the same as other House Committees. Specific time limit should be fixed for submission of the report and the Government should assure in this House that action would be taken on the recommendations of the House Committee.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! ہاؤز کمیٹیاں تو constitute کردی جاتیں ہیں، لیکن اس کے بعد ان کی رپورٹس پر کوئی عمل آوری نہیں ہوتی، وہ ویسے ہی پڑی ہوئی رہتی ہیں ۔ یہاں ایسا نہیں ہونا چاہئے ۔

I hope that we all should come together and not only see to it that a House Committee is constituted but also its report is implemented.

(కొందరు టి.డి.పి సభ్యులు JLC వేయాలి అనే ప్లకార్డులను పట్టుకుని నినాదాలు కొనసాగించారు)

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, రూల్స్ ప్రకారం జెఎల్‌సి వేయడానికి అవకాశం ఉన్నదా అనే దాని గురించి ప్రతిపక్ష సభ్యులను ఒకసారి ఆలోచన చేయమని నేను కూడా కోరుతున్నాను. అసలు మనకున్న రూల్స్‌కు అనుబంధంగా జెఎస్‌సి వేయవచ్చా అనేది వారు కూడా ఆలోచన చేసుకోవాలి. రెండవది గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా లిబ్రల్‌గా సంబంధిత విషయంపై ప్రస్తావన తీసుకొచ్చి సమీక్ష విషయంలో గాని, స్టేట్‌మెంట్ విషయంలో గాని డిస్‌కషన్ చేస్తామని చెప్పినప్పటికీ ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన గౌరవ సభ్యులు ఈ ప్రస్తావనను తీసుకొచ్చి రాజకీయం చేద్దామనుకోవడం సబబు కాదు. They cannot take the House for ransom. మిగతా అపొజిషన్ పార్టీలకు సంబంధించిన వారు

కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రస్తావించిన అంశాలలో కూడా వారి అభిప్రాయాన్ని తీసుకోండి. సంబంధిత ఇష్యూ గురించి స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. స్టేట్‌మెంట్‌కు సంబంధించి డిస్కషన్ ఉంటే కూడా డిస్కషన్‌కు ఒప్పుకుంటామని చెప్పారు. ఈ విధంగా చెప్పినప్పటికీ they cannot do like this. They cannot stall the House like this. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన గౌరవ సభ్యులు they cannot take the House for ransom. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు అంత క్లారిటీగా చెప్పినప్పటికీ కేవలం రాజకీయం చేద్దాం, ఇది రాజకీయ ఉద్దేశంతో కూడుకున్న అంశం అని ఆలోచన చేయడం సబబు కాదు. ఇప్పటికైనా ప్రతిపక్ష సభ్యులు సహకరించి డిమాండ్స్ పరంగా మాట్లాడమని వారిని కోరుతున్నాను.

(కొందరు టి.డి.పి సభ్యులు మరియు సభ్యులు జూలకంటి రంగారెడ్డి J.L.C. వేయాలి అనే ప్లకార్డులను పట్టుకుని నినాదాలు చేయసాగారు)

MR.DEPUTY SPEAKER: Rangareddy Garu even you are aware of the Rules. Our Rules do not provide for such a facility. What the Hon'ble Minister has stated is absolutely correct. I do not know on what basis you are insisting for J.L.C. సభను ఈ విధంగా స్తంభింపజేయడం ఏ మాత్రం కరెక్ట్ కాదు. Please listen to me. Please call back your Members. It is not proper.

(కొందరు టి.డి.పి సభ్యులు పోడియం దగ్గర నిలబడి J.L.C. వేయాలి అనే ప్లకార్డులను పట్టుకుని నినాదాలు చేస్తూ పోడియం దగ్గరికి వచ్చారు)

MR.DEPUTY SPEAKER: Please call back your Members. It is not proper.

శ్రీ దానం నాగేందర్ (కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి ): అధ్యక్షా, ఒక ఇష్యూ మీద ప్రతిపక్ష నాయకుడు మాట్లాడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు దాని మీద స్పాంటేనియస్‌గా రియాక్ట్ అవుతూ సోమవారం సంబంధిత ఇష్యూ మీద డిస్కషన్ పెట్టుకుందామన్నారు. ఆ డిస్కషన్‌లో ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాలకు ఒకవేళ ప్రతిపక్ష సభ్యులు కన్విన్స్ కాకపోతే, స్యాటిస్‌ఫై కాకపోతే అప్పుడు మాత్రమే they can demand for J.L.C. రూల్స్ గురించి ఇప్పుడే మా లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు చెప్పినట్లుగా JLC వేసే ప్రొవిజన్ ఈ హౌస్‌కు లేదనే విషయం చంద్రబాబు నాయుడు గార్కి కూడా బాగా తెలుసు. ఇంతకు ముందు సభ్యులు అక్బరుద్దీన్ గారు సజెషన్ ఇచ్చిన తర్వాత లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు మాట్లాడేటప్పుడు ప్రతిపక్ష నాయకుడు వారి పార్టీకి సంబంధించిన సభ్యులను పోడియం దగ్గరికి పొమ్మని చెప్పడం గౌరవప్రదంగా లేదు. ఈ రకంగా రెచ్చగొట్టే విధానం మంచిది కాదు. ప్రతి దానికి రాజకీయ లబ్ధి పొందాలనే ఆలోచనా విధానం మంచిది కాదు. మేం రిక్వెస్ట్ చేసిన విధంగా సంబంధిత ఇష్యూ గురించి సోమవారం హౌస్‌లో డిస్కస్ చేయమని ముఖ్యమంత్రి గారు క్లియర్‌గా చెప్పారు దాని తర్వాత వాళ్ల నిర్ణయం వారిని తీసుకోమనండి.

(కొందరు టి.డి.పి సభ్యులు పోడియం దగ్గర నిలబడి JLC వేయాలి అనే ప్లకార్డులను పట్టుకుని నినాదాలు కొనసాగించారు)

MR.DEPUTY SPEAKER: This is not proper. You are very well aware of the Rules and procedures of the House. The Government has come forward and agreed to lay the statement on Monday. You debate on the statement. You can raise the demand one more time. Please come back. I request all the Floor Leaders to cooperate. Let the Government lay the statement in the House. You can debate on that statement. You can reiterate your demand one more time. ప్రభుత్వం నుంచి మీకు స్టేట్‌మెంట్ వచ్చిన తర్వాత తదుపరి మరొక్కసారి మీ అంశాన్ని లేవనెత్తండి. I request all the Floor Leaders to co-operate. ఈ విధంగా మీరు మొండి పట్టు పట్టొందండి. సభ ఖచ్చితంగా జరగాలి. ఈ విధంగా మీరు మొండి పట్టు పట్టి సభను స్తంభింపజేయడం కరెక్ట్ కాదు. This is not proper. You cannot take the time of the House like this. Please do not do that here. దయచేసి మీరు ఈ విధంగా సభను స్తంభింపజేయొద్దు. చాలా మంది సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయంలో వారికి అవకాశమివ్వాలి. You cannot raise slogans like this. Everyday we are losing the valuable time of the House. I request all the Floor Leaders to please cooperate. Let the Government lay the Statement in the House. Then you can debate on it.

(కొందరు టి.డి.పి సభ్యులు పోడియం దగ్గర నిలబడి J.L.C. వేయాలి అనే ప్లకార్డులను పట్టుకుని నినాదాలు కొనసాగించారు)

MR.DEPUTY SPEAKER: Leave it at that. Please go back to your seats. స్టేట్‌మెంట్ ప్లేస్ చేసిన తర్వాత మీరు డిస్కస్ చేసి మరొక్కసారి మీ డిమాండును లేవనెత్తండి. Please sit down. All the Lady Members are also protesting. సభా సమయం వృధా అవుతున్నదని వాళ్లు ప్రొటెస్ట్ చేస్తున్నారు. Please go back to your seats. This is not proper. Please co-operate.

మ.12.10

(కొంతమంది తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు 'జాయింట్ లెజిస్లేటీవ్ కమిటి (జె.ఎల్.సి)ని నియమించాలంటూ పదే పదే నినాదాలు చేశారు)

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: This is not proper. Please cooperate. After the House announces the Statement then you can raise your demand one more time.

(కొంతమంది తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు 'జాయింట్ లెజిస్లేటీవ్ కమిటి' ని నియమించాలంటూ పదే పదే నినాదాలు చేశారు)

Despite my sincere efforts it is very very sad that we are not able to use the time of the House. సభా సమయాన్ని ఈ విధంగా వృధా చేయడం, ప్రతి రోజూ క్వశ్చన్ అవర్‌ని మనం వదలుకోవడం చాలా దురదృష్టకరం.

The House is adjourned to meet again on Monday.

(The House then adjourned at 12.11 pm to meet again on Monday, the 21st day of March, 2011)